క్లుప్తంగా

బీజేపీ కార్యాలయం ప్రారంభం



కార్యాలయం ఆవరణలో బీజేపీ నాయకులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖా పార్టీ కార్యాలయాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ బుధవారం ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలతో పాటు, ముఖ్యంగా యువత అండగా నిలబడి బీజేపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి సత్యం, జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీశ్‌జైన్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణారావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు'

దండేపల్లి: పేదల సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ తెలిపారు. వెరబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో దండేపల్లి మండలంలోని ద్వారక, కొర్విచెల్మ గ్రామాల్లో బుధవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

కోటపల్లి: గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి జ్వరపీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పున్నం డిమాండ్ చేశారు. రొయ్యలపల్లి గ్రామంలో డెంగీ, విష జ్వరాలతో బాధపడుతున్న రోగులను బుధవారం పరామర్శించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నిరుపేదలకు వైద్యం అందడంలేదని, అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అత్రం శ్రావణ్, ఎర్మ నితిన్, గోమాస రాజబాబు, రాజేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ ఎస్సై మృతి

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని జాఫర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అబ్దుల్ అజీజ్(72) వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటైన తర్వాత ఎండీ అబ్దుల్‌అజీజ్ జిల్లాకు తొలి ట్రాఫిక్ ఎస్సైగా సమర్థవంతంగా సేవలందించారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు అన్ని స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. 2007లో తాళ్ల గురిజాల పోలీస్‌స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందారు. అజీజ్‌కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎరువుల గోదాంల తనిఖీ

తాండూర్: మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాంను బుధవారం ఏడీఏ సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న ఎరువుల స్టాక్ నిల్వలను పరిశీలించి స్టాక్ రిజిష్టర్‌ను, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సహకార సంఘం అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారిణి కిరణ్మయి ఉన్నారు.

గణపతి దీవెనకు భక్తులు బారులు



హల్దీరామ్ ప్యాకెట్లతో వినాయకుని అలంకరణ

మంచిర్యాలఅర్బన్: గణపతి నవరాత్రుల్లో భాగంగా స్థానిక విశ్వనాథ కాలక్షేప మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం భక్తులు రాగానే నిలబడి దీవించేలా సాంకేతికతతో రూపొందించారు. దీంతో బుధవారం భక్తులు బారులు తీరారు. మరోచోట రూ.5నాణెం వేసి గణపతి చేతి నుంచి లడ్డూ పొందారు. బుధవారం రాత్రి పిండి ప్రమిదలతో హారతుల దీపోత్సవం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రాజేశం, సభ్యులు ముక్తా శ్రీనివాస్, జయప్రకాశ్, అక్కినపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని హల్దీరామ్ డీలర్ కమల్ అగర్వాల్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాన్ని హల్దీరామ్ ప్యాకెట్లతో అలంకరించారు.

ముత్యంపల్లిలో భారీగా పలికిన లడ్డూ ధర

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లిలో శ్రీశివసాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో బుధవారం వినాయకుడి లడ్డూ భారీగా ధర పలికింది. వేలంలో రూ.81,016కు పుట్ట శేఖర్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు.



జన్నారం: నిమజ్జనానికి తీసుకెళ్తున్న వర్తక సంఘం



మాలగురిజాలలో వినాయకుడి శోభాయాత్ర



హాజీపూర్ మండలం గుడిపేటలో...



బీట్‌బజార్‌లో కారులో తీసుకెళ్తున్న చిన్నారులు



బెల్లంపల్లి: పోచమ్మ చెరువులో నిమజ్జనం



భీమారంలో నిమజ్జనంలో పాల్గొన్న మహిళలు



నెన్నెలలో నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



కోలాటం ఆడుతున్న మహిళలు



గూడెం గోదావరిలో క్రేన్ సాయంతో నిమజ్జనం

గుడిపేట బెటాలియన్‌లో కమాండెంట్ జమీల్ బాషా, అదనపు కమాండెంట్ రఘునాథ్‌చౌహాన్, సిబ్బంది

వినాయకా.. వీడ్కోలిక

- ఘనంగా నిమజ్జన శోభాయాత్ర
- ఆకట్టుకున్న నృత్యాలు, కోలాటాలు

మంచిర్యాలఅర్బన్/బెల్లంపల్లిరూరల్/నెన్నెల/చెన్నూర్/మందమర్రిరూరల్/తాండూర్/బెల్లంపల్లి/జన్నారం/కాసిపేట/భీమిని/నస్పూర్/దండేపల్లి/భీమారం/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/పాతమంచిర్యాల/రామకృష్ణాపూర్/లక్సెట్టిపేట/శ్రీరాంపూర్/జైపూర్: గణపతి బప్పా.. మోరియా, జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై... అంటూ నినాదాలతో గణపయ్యను గంగమ్మ ఒడికి సాగనంపారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో గణేశుడి నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా బుధవారం శోభాయాత్ర అత్యంత శోభాయమానంగా సాగింది. భక్తుల సందడి మధ్య విఘ్నేశ్వరుడు నవరాత్రి పూజలు అందుకుని శోభాయాత్ర ద్వారా నిమజ్జనానికి బయలుదేరాడు. మహిళలు సంస్కృతి సంప్రదాయాల మధ్య మంగళ హారతులతో శోభాయాత్రలో పాల్గొని ప్రత్యేకంగా నిలిచారు. పూజా కార్యక్రమాల అనంతరం గణనాథుల విగ్రహాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వాహన రథాలపై గంగమ్మ ఒడికి చేర్చారు. గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లోని వరసిద్ధి గణనాథుడు బెటాలియన్ కమాండెంట్ జమీల్ భాషా ఆధ్వర్యంలో నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించారు. మహిళలు, యువతులు మంగళహారతులతో శోభాయాత్రలో పాల్గొనగా చిన్నారుల నుంచి మొదలు పెద్దల వరకు ఉత్సాహంగా కోలాటాలతో ఆడి పాడారు. పోలీస్ సిబ్బంది డప్పు, చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య గణేశుడిని నిమజ్జనానికి తరలించారు. రాయపట్నం వంతెన వద్ద వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఉత్సవాల్లో అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్‌చౌహాన్, ఆర్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల గౌతమినగర్ శ్రీ కోదండ రామాలయం రామలింగేశ్వర దేవస్థానంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. భీమిని మండలం కుర్మగూడంలో జాతర గొండ భీమయ్య రూ.50వేలకు లడ్డు దక్కించుకోగా, జన్కాపూర్‌లో బోరిగాం జలపతి రూ.18వేల 16కు వేలంలో దక్కించుకున్నారు.



కాసిపేట: ఊరేగింపులో నృత్యం చేస్తున్న చిన్నారులు



ముల్కల్లలో బాలగణేశ్ మండలి శోభాయాత్రలో..



దండేపల్లి: వెల్గనూర్‌లో గణపయ్యతో బాలుడు





మంచిర్యాలఅర్బన్: గౌతమినగర్‌లో...



జన్కాపూర్‌లో గణపయ్యతో యువకులు



మందమర్రిలో...



నస్పూర్: గణపతి ఊరేగింపు



తాండూర్: గణపయ్య ఊరేగింపు



లక్కీ డ్రాలో ఎలక్ట్రిక్ బైక్ గెలుపొందిన భక్తుడు



రాజీవ్‌చౌక్‌లో నృత్యం చేస్తున్న మహిళలు



ఆర్‌కేపీలో వినాయకుడి శోభాయాత్ర



జెండావెంకటాపూర్‌లో...



దండేపల్లి: గణేష్ శోభాయాత్ర



శ్రీరాంపూర్: కృష్ణాకాలనీలో...



జైపూర్‌లో...



షట్‌పల్లిలో...

'అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తా'

బెల్లంపల్లి: అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయిస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లిలో జర్నలిస్టుల ఇంటి స్థలాల వద్ద బుధవారం ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. బెల్లంపల్లిలో జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కూడా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులకు ఇంటి స్థలం మంజూరుకు కలెక్టర్‌తో మాట్లాడుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కన్నాల గ్రామపంచాయతీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూపా, బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు వల్లభాయ్, అధ్యక్ష, కార్యదర్శులు పులియాల రాజు, తిరుపతి, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

నిధులు మంజూరు

నెన్నెల: బెల్లంపల్లిలో ఆదివాసీ కొలవార్ సేవా సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.25లక్షల నిధులు మంజూరైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోశయ్య తెలిపారు. ప్రొసిడింగ్ కాపీలను బుధవారం ఆ సంఘం నాయకులు బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకున్నారు.

సంక్షిప్త వార్తలు

ముక్తార్ పాషా వర్ధంతి

చెన్నూర్: పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో కామ్రేడ్ ముక్తార్ పాషా వర్ధంతిని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నివాళులు అర్పించారు.

వెంకటపూర్‌లో వైద్య శిబిరం

జన్నారం: మండలంలోని వెంకటపూర్‌లో కలమడుగు సబ్‌సెంటర్ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త నమూనాలు సేకరించారు. జ్వర బాధితులకు ఉచితంగా మందులు అందజేశారు.

మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

బెల్లంపల్లిరూరల్: మెరుగైన వైద్యం అందించడంలో వైద్య ఆరోగ్య శాఖ విఫలమైందని మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మాలగురిజాలలో ప్రధాన రహదారిపై బుధవారం నిరసన తెలిపారు.

పల్లెల్లో ఎమ్మెల్యే పర్యటన

దండేపల్లి: మండలంలోని మామిడిపల్లి పంచాయతీ పరిధిలోని కంచరబాయి, తానిమడుగు పంచాయతీ పరిధిలోని బెహరూన్‌గూడ, కుందేళ్లపహాడ్ గ్రామాల్లో ఎమ్మెల్యే దివాకర్‌రావు బుధవారం పర్యటించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

లక్సెట్టిపేట: మండలంలోని జెండావెంకటాపూర్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని వెంకట్రావుపేటలో నూతనంగా నిర్మించిన ధాన్యం గోదాములను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ అంకతి రాజేశ్వరి, నాయకులు అంకతి గంగాధర్, రవి పాల్గొన్నారు.



దండేపల్లి: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

'కొక్కిరాల' ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని గిరిజన గ్రామాలైన ర్యాలీ, నాగారం, గఢ్‌పూర్, చిన్నగోపాల్‌పూర్ గ్రామాల్లోని మహిళలకు బుధవారం కొక్కిరాల రఘుపతిరావు ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట రవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెంట రజిత, జెడ్పీటీసీ పూస్కూరి శిల్ప, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి నాయికిని సురేందర్, నాయకులు పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని ధర్మరావుపేటలో బుధవారం కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మరావుపేట, కోనూర్, తాటిగూడ, కొండపూర్‌యాప, లంబాడితండా(డి) ఐదు గ్రామపంచాయతీల మహిళలకు ట్రస్ట్ చైర్మన్ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ వేముల కృష్ణ, ధర్మరావుపేట ఎంపీటీసీ పార్వతీ మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.



చీరలు అందిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



జన్నారం: నివాళులర్పిస్తున్న నాయకులు



పాతమంచిర్యాల: బీసీ జాగృతి ఆధ్వర్యంలో...



హాజీపూర్‌లో పాల్గొన్న పద్మశాలీలు

బాపూజీ ఆశయాలు నెరవేర్చాలి

జన్నారం/లక్సెట్టిపేట/పాతమంచిర్యాల/దండేపల్లి/కాసిపేట/కోటపల్లి/చెన్నూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): జిల్లా వ్యాప్తంగా తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రజాసేవకే అంకితం చేశారని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ఎంతో కృషి చేశారని, బీసీలను ఐక్యంగా ఉంచడంలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా వ్యవహరించారన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షుడు వైద్య భాస్కర్, హాజీపూర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, లక్సెట్టిపేటలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, చెన్నూర్‌లో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



లక్సెట్టిపేట: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్



కాసిపేట: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కోటపల్లి: నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, యువత



దండేపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నూర్ అంబేడ్కర్ చౌరస్తాలో...

కబడ్డీ విజేత లక్సెట్టిపేట

వేమనపల్లి: మండల కేంద్రంలోని యూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వేణుమాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో లక్సెట్టిపేట జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో వేమనపల్లి జట్టు నిలిచింది.